**కథ**

# నేను సైతం...

**"కొట్టండీ... కొట్టండీ..." కలవరిస్తున్న నీలిమను కుదుపుతూ నిద్రలేపాడు రవికిషోర్.**

**నీలిమ కళ్లు నులుముకుంటూ బద్ధకంగా లేచి కూర్చుంది.**

''తీపి ఎక్కువ తింటే మొహం మొత్తినట్టుగా నీకు నేను చేసే గారాబం మితిమీరిపోయింది కాబోలు, అందుకే నీకు దెబ్బలు తినాలనే కోరిక పుట్టిందనుకుంటా... ప్చ్! ప్చ్.. నీ కోరిక తీర్చలేని అశక్తుడిని అయిపోయాను. సమయానికి చిన్న కర్ర అయినా అందుబాటులో లేకుండాపోయింది'' నుదిటి మీద కొట్టుకుంటూ అల్లరిగా అన్నాడు.

''అంత అభినయం వద్దుగానీ నేను కొట్టమన్నది చప్పట్లు. నన్ను కాదు'' ముసి ముసి నవ్వులతో చెప్పింది.

''చప్పట్లు దేనికీ?'' ఆశ్చర్యంగా అన్నాడు.

''అందంగా అలంకరించబడిన స్టేజిమీద ప్రముఖ రచయిత్రి నీలిమారాణికి ఘన సన్మానం జరుగుతోంది. సభాప్రాంగణమంతా జనంతో కిక్కిరిసిపోయి వుంది. పురప్రముఖులూ, అభిమానులూ పూలదండలతో శాలువలతో రచయిత్రిని సన్మానించి ప్రశంసలతో ముంచెత్తుతూ ఉపన్యాసాలు చేశారు. అప్పుడు నేను అందరికీ కృతజ్ఞతలు తెలియచేస్తోంటే సభ అంతా చప్పట్లతో మారుమోగిపోయింది. నా పక్కనే కూర్చున్న మీరు మాత్రం అలా చూస్తూ కూర్చున్నారే కానీ కొట్టడం లేదు. భర్త అభినందనే భార్యకి మరింత ఆనందాన్ని కలగచేస్తుంది కదా. అందుకే అలా చూస్తూ కూర్చున్న మిమ్మల్ని 'మీరూ కొట్టచ్చు కదా' అని అడుగుతున్నానన్నమాట. ఇంతలో మీరు లేపేశారు. కమ్మని కల చెదిరిపోయింది'' చిరునవ్వుతో వివరించింది.

రవి పెద్దగా నవ్వాడు. ''ఏమిటీ.. నువ్వు రచయిత్రివా? నీకు సన్మానమా?'' అంటూ మళ్లీ నవ్వాడు. ''కలలో అయితే మాత్రం మరీ ఇంత అసమంజసమైన ఆలోచనలా?''

''ఏం నాకు కథలు రాయాలనే కోరిక కలగకూడదా? ఏదో విడ్డూరమైన కోరికన్నట్టుగా అంతలా నవ్వేస్తున్నారు? అలమారాల నిండా మీరు సేకరించి వుంచిన పుస్తకాల్ని చూసేసరికి నాకూ కథలు రాయాలనే సరదా కలిగింది. వాటి పక్కన నేను రాసిన పుస్తకాలు కూడా చోటు చేసుకుంటే ఎంత బావుంటుందో అనుకున్నాను. అందుకే ఇలాంటి కల వచ్చి వుంటుంది'' అంది.

రవి పెద్దగా నిట్టూర్చాడు. ''పైకి అంత మెత్తగా కనిపించే నీలో ఇంతటి హింసాప్రవృత్తి ఉందని అసలు ఊహించలేకపోయాను సుమా''

అతని వైపు ఆశ్చర్యంగా చూసి ''హింస... ఏమిటీ?'' అనడిగింది.

''రచయితల్లో రెండు రకాల వాళ్లుంటారు. ఒక రకం రచయితలు పాఠకుల్ని రంజింపచేయడం కోసం రాస్తారు. మరొక రకం వాళ్లు హింసించటానికి రాస్తారు. అంటే, తమ కసి తీర్చుకోవడానికి కలాన్ని ఆయుధాన్ని ఉపయోగిస్తారన్నమాట'' చిరునవ్వుతో అన్నాడు.

అతని మాటల్లోని వేళాకోళం అర్థమై, ఆమె మొహం ఎర్రబడింది.

అతని అల్లరి మాటలు అలవాటే అయినా అలిగినట్టుగా మొహం పెట్టుకుని ముభావంగా ఉండిపోయింది.

''మన అర్హత తెలుసుకోగలగాలని చెప్పినందుకే అలిగితే ఎలా అమ్మాయిగారూ! తెలుగు చదవటమే నీకు అంతంత మాత్రంగా వచ్చు. అదీ మన పెళ్లయ్యాకనే నేర్చుకున్నావు. నీ కోరికలు మాత్రం అప్పుడే కథలు రాసేయాలనుకునే వరకూ సాగిపోయాయంటే అర్థమేమిటి? ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగబాకుతానని అన్న సామెత నీకు తెలియదనుకోవాలి. అంతేనా?'' అని చిన్నగా నవ్వాడు. ''కలలు కనడం కంటే కృషి ముఖ్యం. ప్రముఖుల సాహిత్యాన్ని అషామాషీగా కాకుండా అధ్యయనం చేస్తున్నట్టుగా చదవాలి. ఆ తర్వాతే కథ రాయాలనే ఆలోచనకు శ్రీకారం చుట్టాలి. అంతేకానీ సన్మానాలు అందుకుంటున్నట్టుగా కలలు కనటం కాదు. అర్థమైందా?'' పరిహాసంగా నవ్వుతూ అన్నాడు.

అర్థమైందన్నట్టుగా తలవూపి ''మీ ఆఫీసుకి టైము అవుతోందిగా.. టిఫిన్ రెడీ చేయాలి'' అంటూ హడావుడిగా వెళ్లిపోయింది.

టిఫిన్ చేసి ఆఫీసుకు వెళ్లబోతున్న ర
నీలిమ- ''సాయంకాలం కొంచెం తొందరగా
షాపింగ్‌కి వెళ్దాం. రేపు మీ బర్త్‌డేకి మాంచి
కొంటాను'' అంది హుషారుగా.

''ఏమిటి గిఫ్టు కొంటావా? నా ఖాతాల
కదమ్మా. అదేమిటో చెబితే నేనే కొని తెచ్చు
టాగా?'' వేళాకోళంగా అతనన్న మాట
నీలిమ అతని వైపు చురుగ్గా చూసింది.

తమ మాటలకు చిన్నబుచ్చుకుందని అ
రవి అనునయిస్తున్నట్టుగా అన్నాడు- ''ఏమ
ఇంతలోనే కోపం వచ్చేసిందా రాణీగార
మనలో మనం గిఫ్టులు ఇచ్చుకోటం దేనికి
ఉద్దేశంతో అన్నాలే''

అతని మాటల్లో సరదాయే తప్ప సీరియస్
ఉండదని తెలుసు కాబట్టి క్షణంలోనే మామ
యిపోయిన నీలిమ చిరునవ్వు నవ్వింది.

హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇంజనీ
ఉద్యోగం చేస్తున్న రవికిషోర్‌కి గ్రాడ్యుయే
అయిన నీలిమతో సంవత్సరం క్రితమే వివా
జరిగింది. నీలిమకు ఉద్యోగం చేయాలనే ఆ
చన లేదు. ఇంటిపనులు చూసుకుంటే చా
కుంది. ఇంటికి కానీ, నీలిమకుగానీ కావాల్సి
కొనుక్కునే విషయంలో రవి ఎలాంటి అభ్య
రమూ చెప్పడు. అన్నీ ఆమె ఇష్టానికే వదిలేస్తా
అయినా ఆరోజు తనూ సంపాదించాలనే క
నీలిమలో ఏర్పడింది. ఫుల్‌టైమ్ జాబ్ క
ఇంట్లోనే వుండి ఖాళీ సమయాన్ని సది
యోగం చేసుకోవాలని గట్టిగా నిర్ణయించుకు
కుట్లు, అల్లికలుగానీ పెయింటింగ్‌గానీ నేర్పే
దగ్గరలో వున్నారేమో వాకబు చేయాలనుకు

★ ★ ★

ఆరోజు ఆదివారం.

హాల్లో కూర్చుని వీక్లీని తిరగేస్తున్న
''నీలూ... ఓసారి ఇలారా'' అంటూ గట్టిగా
పెట్టాడు. వంటగదిలో నుంచి హడావు
వచ్చిన నీలిమను ''ఈ వీక్లీలోని కథల
పూర్తిగా చదివావా?'' అడిగాడు.

విషయం ఏమిటో అర్థం కాక ''చదివా
అయితే ఏమిటి?'' అంది.

''ఈ ఉగాది ప్రత్యేక సంచికలో ప్రచురిం
డిన పది కథల నుంచి పాఠకులు ఎన్ను
ఉత్తమ కథకి పదివేల రూపాయల బహు
అందచేస్తామంటూ, అందరూ బ్యాలెట్
పాల్గొనటానికి కూపన్ ప్రచురించారు. ఇది ప
చేయాలి. నా పెన్ తెచ్చిపెట్టు. ఈ కథల్లో
నచ్చిందో చెప్పు'' అన్నాడు.

నీలిమ పెన్ అందిస్తూ తనకి నచ్చిన కథ
చెప్పి అదే రాయమంది.

రవి పెద్దగా నవ్వాడు.

''అమ్మాయి గారికి కథలు రాసెయ్యాలనే

లాటం చాలానే ఉందిగానీ మంచి కథని గుర్తించగలిగే తెలివితేటలు మాత్రం బొత్తిగా లేవు. లేకపోతే ఏమిటి నీలూ... ఈ పది కథల్ని చదివిన వాళ్లెవరైనా 'నాలుగు గోడలు' కథే బెస్టని ఇట్టే చెప్తారు''

నీలిమ కోపంగా చూస్తూ అంది '' లోకో భిన్నరుచి అన్నారు. మీకు నచ్చిన కథే నాకూ నచ్చాలనేముందీ? ఆ నాలుగుగోడలు కథ మీకెందుకంత నచ్చిందో నాకు అర్థం కావడం లేదు''

రవి పరిహాసంగా నవ్వుతూ ''నాకు తెలుసు ఒకసారి చదివితే నీకర్థం కాదని. ఇంకో రెండు మూడు సార్లు చదువు. అప్పుడు ఆ కథలోని గొప్పతనం అర్థమవుతుందేమో. ఈ కథ నాకు అంత బాగా నచ్చింది కాబట్టే ఇలాంటి బ్యాలెట్‌లలో పాల్గొనే అలవాటు లేకపోయినా కూడా ఈసారి మాత్రం 'నేను సైతం' అంటూ మంచి కథని ఎన్నుకునే విషయంలో ఓటు వేసానన్న సంతృప్తికోసం కూపన్‌ని పూర్తి చేసి పంపిస్తున్నాను. కావాలంటే ఈ కథే ఎన్నికవుతుందని పందెం కాస్తాను. నా జడ్జిమెంట్‌కు తిరుగులేదు'' ఛాలెంజింగ్‌గా అన్నాడు.

''సరే చూద్దాంగా! ఎవరు చెప్పిన కథ ఉత్తమమైనదిగా ఎన్నికవుతుందో. వచ్చేనెలలో రిజల్ట్సు ప్రకటిస్తారు కదా! నిజంగా మీరు చెప్పిన కథే బహుమతి గెలుచుకుంటే... అప్పుడు ఒప్పుకుంటాను మీ జడ్జిమెంట్ కర్రెక్టేనని'' పంతంగా అంది.

''ఏమో.. ఎవరికి తెలుసు, నేను చెప్పిన కథే ఎక్కువమందికి నచ్చితే, అదే బహుమతికి ఎన్నికవుతుందేమో'' అంది నీలిమ మళ్లీ.

నీకు చెప్పటం అనవసరమన్నట్టుగా అరచేత్తో నుదురు కొట్టుకుని.. కూపన్‌ని పూర్తిచేసి వెంటనే పోస్టు చేయటానికి అతను వెళ్తోంటే నీలిమ ఆశ్చర్యంగా చూసింది.



★ ★ ★

తల స్నానం చేశాక దేవుడి పటం ముందు రెండు చేతులు జోడించి నిలబడి నాలుగు నిమిషాలు మౌనంగా ధ్యానం చేసుకుని ఇవతలకు వచ్చిన రవి దగ్గరకు నీలిమ వచ్చి ''మీ చేయి ఇలా చూపండి'' అంది.

''దేనికీ?'' అనడిగిన రవి ప్రశ్నకి సమాధానం చెప్పకుండా అతని చేయిని లాగి బ్రేస్‌లెట్ పెట్టింది.

తను కొనుక్కోవాలనుకుంటున్నదే...! ఆశ్చర్యంగా చూసి ''డబ్బు నేనివ్వలేదుగా ఎక్కడిదీ?'' అన్నాడు.

''ఎక్కడా అప్పు చేయలేదు, మీ ఖాతాలోంచి కొట్టెయ్యలేదు'' అంది.

''మరి?''

''చెప్పుకోండి చూద్దాం'' అంది చిరునవ్వుతో.

''అప్పడాలు, వడియాలు లాంటి కుటీర పరిశ్రమలతో సంపాదించావనుకోవడానికి వీల్లేదు. మరి వంట పనే నీకు భారీ పరిశ్రమలాంటిది కదా. వరసగా మూడు రోజులు వంటచేసే సరికి నాలుగోరోజు హోటల్ ప్రోగ్రాం పెడుతూంటావ్'' నవ్వుతూ అని తర్వాత ''తెలిసిందిలే... మొన్నీమధ్యనేగా మీ నాన్నగారు వచ్చారు. విన్నేమైనా కొనుక్కోమని ఇచ్చిన డబ్బులతో కొన్నావ్ కదా... నీకేమైనా కొనుక్కోకుండా నాకెందుకు కొన్నావ్?'' మందలింపుగా అన్నాడు.

''అది సరేగానీ.. మీకు బర్త్‌డే గిఫ్టుగా ఇంకో వార్త వుంది. మీరు ఓటు వేసిన కథకే బహుమతి వచ్చింది'' అంది.

**గోగినేని హిమబిందు**

రవి మొహం వికసించింది. ''చూశావా! నా జడ్జిమెంట్‌కు తిరుగులేదని తెలిసిందా?'' అంటూ సరదాగా కాలర్ ఎగరేశాడు. ''ఆ కథ రచయిత పేరు 'నీరవి' అని ప్రచురించారు. అది

## మరచిపోలేనిది

**యువతరం కథానాయకుడిగానే కాకుండా ఒక పెళ్ళిసంబంధం విషయంలో అందరినోళ్ళా నానిన ఉదయ్‌కిరణ్ ఇప్పుడు మళ్లీ ఫామ్‌లోకి వచ్చాడు. 'చిత్రం'తో చిత్రసీమలోకి ప్రవేశించిన ఉదయ్ అనతికాలంలోనే మంచి ఇమేజ్ సంపాదించుకున్నాడు. 'మీకు ఆశ్చర్యం కలిగించిన అంశమేమిటి?' అని అడిగితే తాను ఎవరో అమ్మాయిని పెళ్లిచేసుకున్నానని కొంతమంది ఫోన్ చేయడం మరచిపోలేనంటున్నాడు. 'మానసికంగా ఎంతో బలహీనుడ్ని. ఈ సెన్సిటివ్ మనస్తత్వం వల్లే నేను ఒక్కోసారి ఇబ్బంది పడుతుంటాను. సినిమాల్లో జయాపజయాలు మామూలే' అంటున్నాడు ఉదయ్. షూటింగ్స్ లేనప్పుడు సంగీతం వింటూ కాలక్షేపం చేసే ఉదయ్‌కి ఆస్ట్రియా అంటే ఇష్టంట,**

అసలు పేరేనా... లేక కలం పేరా?''

''తినబోతూ రుచులెందుకు గానీ.. ఆ వీక్లీ హాల్లో వుంది. వెళ్లి చూడండి. నేను స్వీటు తెస్తాను'' అంటూ నీలిమ వంటగదిలోకి వెళ్లింది.

హాల్లోకి వచ్చి కూర్చుని ఆసక్తిగా వీక్లీని తిరగేసిన రవి ఆశ్చర్యంలో మునిగిపోయాడు.

ఎవరో పెద్దాయన అయి వుంటారని అనుకున్న అతని అంచనా తలకిందులైంది. ఇరవై సంవత్సరాల అమ్మాయి ఫొటో చూసి చకితుడైపోయాడు.

ఫొటో దగ్గర రచయిత్రితో జరిపిన మినీ ఇంటర్వ్యూ కూడా ప్రచురింపబడింది.

తన పేరులోని మొదటి అక్షరాన్ని భర్తపేరులోని రెండు అక్షరాల్ని కలిపి కలంపేరు పెట్టుకున్నాననీ, మొదటి కథే బహుమతి పొందగలిగేట్టుగా రాయగలగటానికి భర్త ఇచ్చిన ప్రోత్సాహమే కారణమనీ రచయిత్రి చెప్పింది.


పాఠకులకు ఇచ్చే మీ సందేశం ఏమిటి? అన్న చివరి ప్రశ్నకు సమాధానంగా 'సందేశం ఇచ్చేంత స్థాయి నాకు లేదుగానీ స్వానుభవంతో ఒక మాట మాత్రం చెబుతాను.

మీ ఆశల్నీ, కలల్నీ ఎవరైనా ఎగతాళి చేస్తే నిరుత్సాహపడకండి. సవాలుగా తీసుకుని రెట్టించిన ఉత్సాహంతో పట్టుదలతో కృషిచేస్తే మీ కోరికల్నీ, కలల్నీ నిజం చేసుకోగలుగుతారు'' అని చెప్పింది.

పాయసం గిన్నెతో వచ్చిన నీలిమను చూస్తూనే రవి గట్టిగా చప్పట్లు కొట్టి ''వా..వా.. వాటే ప్లెజెంట్ సర్‌ప్రైజ్ నీలూ! నువ్వే ఆ కథ రాసావని తెలిసి ఎంత అద్భుతంగా ఆనందంగా అనిపిస్తోందో తెలుసా?'' అన్నాడు. ''అవునూ చివరలో నాకు చురక వేశావు బాగానే వుంది కానీ నేనిచ్చిన ప్రోత్సాహం వల్లే కథ రాయగలిగానని అబద్ధం ఎందుకు చెప్పావ్? అయినా ముందుగా నాకెందుకు చెప్పలేదూ?''

నీలిమ చిరునవ్వు నవ్వింది.

''నేను నిజమే చెప్పాను. అబద్ధం ఏముందీ... కలలు కనటం సరిపోదనీ, కృషి ముఖ్యమనీ, ప్రముఖుల సాహిత్యాన్ని అధ్యయనం చేయాలనీ మీరిచ్చిన విలువైన సలహాను పాటించటం వలనే నేను కథ రాయగలిగాను మరి! మీ మాటల వలనే నా సంపాదనతోనే మీకు గిఫ్టు కొనాలనే పట్టుదల నాకు కలిగింది.



అనుకోకుండా నా కథకే బహుమతి రావటం వల్ల సంవత్సర కాలంగా నా మనసులో వుండిపోయిన ఈ కోరికా నెరవేరింది. బహుమతి డబ్బు పదిహేను రోజులక్రితమే అందినా, ఈరోజు ఈ వార్త కూడా మీకు గిఫ్టుగా ఇవ్వాలనే ఈ విషయాలను దాచిపెట్టాను.

మొదటి కథకే బహుమతి రావడం ఒక విశేషమైతే, మీ ఓటు కూడా పడటం నాకు మరీ విశేషంగా అనిపించింది'' అంది ఆనందంగా.

''నీ అభిరుచినీ, ఆసక్తినీ గుర్తించి ప్రోత్సాహం ఇవ్వకపోగా వేళాకోళం చేశాను కూడా. అయినా నువ్వు మాత్రం పట్టుదలగా కృషిచేసి 'నేను సైతం.. సాహితీ వనంలో ఓ కుసుమాన్నై వికసిస్తాను' అంటూ నీ ప్రతిభను నిరూపించుకున్నావ్.

నీ కోరికను సాధించావ్. ఇలాగే నీ కృషిని కొనసాగించి నువ్వు కలగన్నట్టుగా సన్మానం పొందే స్థాయిని తొందరలోనే సాధిస్తావని నాకు నమ్మకంగా అనిపిస్తోంది'' ఆనందం నిండిన స్వరంతో మనస్ఫూర్తిగా అభినందిస్తూ అన్నాడు.

ఆ అభినందనకు నీలిమ మనసు పులకించింది.

తన కథకు బహుమతి వచ్చిందని తెలిసినప్పటి సమయం కంటే.. ఆ క్షణంలోనే ఆమెకు మరింత ఆనందం కలిగింది.